రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్
వార్త

## మా భూములకు పరిహారం ఇప్పించండి

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కంపెనీల ఏర్పాటు కోసం ప్రభుత్వం తీసుకున్న మా భూములకు పరిహారం ఇప్పించ ఒడని చందన్‌వెళ్లి భూనిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. పరిహారం కోసం భూనిర్వాసితులు కొనసాగిస్తున్న నిరవధిక ఆందోళన సోమవారంతో 16వ రోజుకు చేరుకుంది. స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా తాము కొనసాగిస్తున్న తమ ఆందోళన శిబిరం వద్దనే జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న నిరుపేదలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. నిరుపేదలకు అక్రమార్కులు దోపిడీ చేస్తున్న పట్టించుకునేవారు లేకుండా పోయారన్నారు. అర్హులైన వారికి భూపరిహారం ఇవ్వకుండా దోపిడి వల్ల పంచిపెట్టి తమల్ని రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈఆందోళనకు బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్ మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు చం ద్రయ్య, అంతయ్య, రాంబాబు, రవి, సుగుణమ్మ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, మల్లేష్, శంకర్, రాములు తదితరులు ఉన్నారు.


సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన పూడూరు మాడల్ స్కూల్ విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్

## సిఎం బహిరంగ సభకు భారీ జనసమీకరణ

**- తాండూరు నుండి 30వేల మంది తరలింపు**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి.

**తాండూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తాండూరు నుండి పెత్త ఎత్తున జనసమీకరణ చేయనున్నట్లు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తెలిపారు. సోమవారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వికారాబాద్‌లో నిర్వహించనున్న సీఎం కేసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందకు తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిద మండలాల నుండి సుమారు 30వేల మంది కార్యకర్తలను తరలించేందకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గంలో వివిద అభివృద్ది పనులకు సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని తెలిపారు. సీఎంకు కృతజ్ఞతగా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని, బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, మార్కెట్ కమిటీ చైర్మన్ విటల్ నాయక్, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాజుగౌడ్, నాయకులు పట్లోళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షా


.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ హరిశ్ సమీక్షించిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15, ప్రభాతవార్త**
అంతాయిపల్లిలో నిర్మించిన జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెల 17న సిఎం కెసిఆర్ విచ్చేసి ప్రారంభిస్తున్నందున అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతగ పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంబంధిత అధికారులతో నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ ప్రతి జిల్లా అధికారికి ఒక్కొక్క అధికారికి, ఒక్కొక్క పనిని అప్పగించటం జరిగింద బాధ్యతాయుతంగ పూర్తి చేయాలన్నారు. సిఎం వచ్చే సమయం నుంచి తిరిగి వెళ్లె వరకు జిల్లా అధికారులు, పోలీసులు సమన్వయం చేసుకుంటూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నందున ఎప్పటికపుడు అప్రమత్తంగ ఉండాలన్నారు. విద్యుత్ సరఫరాకు 17న అంతరాయం లేకుండ విద్యుత్ అధికారులు చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రొటోకాల్ విషయంలో విఐపిలు, ప్రజాప్రతినిధులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇక ఒకే రోజు ప్రారంభానికి గడువు ఉన్నందున పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్యాంసన్, లింగ్యానాయక్,కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు రవి, మల్లయ్య, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంత కూడ అంతాయిపల్లిలోని జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగ విధులు నిర్వహిస్తూ ఏర్పాట్లు సిద్దం చేస్తున్నారు. 17న సిఎం రాక సందర్భంగ అన్ని ఏర్పాట్లను సిద్దం చేస్తున్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు



**చౌడపూర్ ఆగస్టు 15,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో సోమవారం బంగారు మైసమ్మ బోనాల పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.జడ్పిటిసి రాందాస్ నాయక్ మాట్లాడుతూ...పవిత్ర శ్రావణమాసంలో నిర్వహించే మైసమ్మ బోనాలను ప్రతి సంవత్సరం వెంకటాపూర్ తండావాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ప్రతి ఇంటి ఆడపడుచు మైసమ్మ దేవతకు బోనం సమర్పించి మొక్కలు తీర్చుకుంటారన్నారు.బోనాల ఉత్సవంలో ముఖ్యఅతిథులుగా డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి,బిత్తిరి సత్తి హాజరయ్యారు.బోనాల ఉత్సవాల్లో వెంకటాపూర్ సర్పంచ్ అనిత,ఎంపిటిసి చిలకల సత్యమ్మ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ,వెంకట్, చిలకల శంకర్,పెద్ద ఎత్తున మహిళలు ,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య..

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఒ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.దూకుతుండగా ఒ మహిళా చూసి వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అగ్నిమాపక సిబ్బంది,గజ ఈతగాళ్లతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.కాగా చెరువు తూము రాతి గోడపై బస్ పాస్,ఐడి కార్డు,సెల్ ఫోన్ లభ్యమయ్యాయి.మంగల్‌పల్లి భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మోదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థివిగా ఉన్నాయి.కాగా ఈ ఐడి కార్డు చెరువులో దూకిన యూవకుడివేన...?అనేది నిర్ధారణకు రాలేకపోతున్నారు.ఇంకా చెరువులో పడ్డ మృతదేహం ఆచూకి ఇంకా తెలియలేదు.చెరువులో కంప చెట్లు ఉన్నందున అందులో మృతదేహం ఇరుక్కున్నట్లు భావిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఒ యువకుడు చెరువు వద్దనున్న తూము గోడపై కూర్చొని ఉన్నిడని తాను అకస్మాతుగా చెరువులో దూకాడని తెలిపారు.కాగా అక్కడే ఉన్న ఇద్దరు చెరువులో పడ్డ వ్యక్తిని కాపాడడానికి దూకారని వారి ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలిపారు.


ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వద్ద గాలింపు చర్యలు చెపట్టిన పోలీసులు

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించిన మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, రాచకొండ సిపి మహేశ్‌భగవత్, జిల్లా అదనపు కలెక్టర్లు శ్యాంసన్, లింగ్యానాయక్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మెమొంటోను అందజేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, రాచకొండ సిపి మహేశ్‌భగవత్, అదనపు కలెక్టర్లు శ్యాంసన్,లింగ్యానాయక్, డిఇఓ విజయకుమారి, తదితరులు


జాతీయ జెండాను ఎగరవేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి.

**మేడ్చల్ జిల్లాలో**
మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15, ప్రభాతవార్త : జిల్లా సమగ్రాభివృద్దికి మరింత కృషి జరుగుతుందని, అన్ని రంగాల్లోనూ రాణిస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందుగల గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగ జరిగాయి. మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులు కాశీ విశ్వనాథ్, జనాబాయిలను వారి వద్దకు మంత్రి,కలెక్టర్,సిపి వెళ్లి సన్మానించి మెమోంటోలను అందజేశారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి, స్వాతంత్ర్యపోరాటంకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు చేసిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పలువురు ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి సందేశం ఇస్తూ జిల్లా ప్రజలకు 76వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెల 17వ తేదీన సిఎం కెసిఆర్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8నుంచి 22వ తేదీ వరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు అందరు ఉద్యమ స్పూర్తితో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం మాదారం గ్రామంలో 171ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి ఇండస్ట్రీయల్ పార్కు కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో రైతు బంధు, రైతు భీమా, ఆసరా ఫింఛన్లు, పలు సంక్షేమ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. శామీర్‌పేట ఆరోగ్యకేంద్రాన్ని 30పడకల అప్ గ్రేడ్ ఆసుపత్రిగా ఆధునీకరించటం జరుగుతుందన్నారు. మార్చటం జరిగిందన్నారు. శామీర్‌పేట, మేడ్చల్ ఆసుపత్రులను ఉన్నత స్థాయిగ మార్చటం జరుగుతుందన్నారు. ఘట్‌కేసర్ సెంటర్‌కు ఆరుపడకల డయాలిసిస్ సెంటర్‌ను మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది 63లక్షల మొక్కలు నాటాలన్న లక్ష్యం ఉండగ ఇప్పటి వరకు 27లక్షల మొక్కలు నాటటం జరిగిందన్నారు. బ్యాంకు లింకేజీలో జిల్లాకు ఉత్తమ ప్రగతి సాధించినందుకు జిల్లాకు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ అవార్డు, ప్రశంసాపత్రం ప్రభుత్వం నుంచి అందినట్లు తెలిపారు. దళితబంధు పథకం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 100మంది లబ్దిదారులకు పంపిణీ జరిగినట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. జిల్లాలోని 61 గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు, ట్రాలీలు కొనుగోలు చేయటం జరిగిందన్నారు. 81పల్లె ప్రకృతి వనాలు, 59 గ్రామాల్లో క్రీడాప్రాంగణంలు పూర్తి చేసుకోవటం జరిగిందని వివరించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద జిల్లాలో 176 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి మౌళిక సదుపాయాలు కల్పించటానికి కృషి జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా జడ్పీకి 2022-23సంవత్సరానికి 22.85లక్షలు, మండల పరిషత్‌లకు 30.27లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. జిల్లాలో కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ కింద 13,289మంది లబ్దిదారులకు 132,94లక్షల రూపాయలు లక్షా 116రూపాయల చొప్పున పంపిణీ జరిగినట్లు మంత్రి మల్లారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, రాచకొండ సిపి మహేశ్ భగవత్, జిల్లా అదనపు కలెక్టర్లు శ్యాంసన్, లింగ్యానాయక్, మల్కాజ్‌గిరి డిసిపి రక్షితమూర్తి, కుశాయిగూడ ఎసిపి రష్మితపెరమాల్లు, పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

**రంగారెడ్డిజిల్లాలో**
**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :** భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహవీరులు ఎన్నో పోరాటాలు చేశారని, వారి పోరాటాలతోనే స్వాతంత్ర్యం సిద్ధించిందని, నేటి యువత పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఉపోద్ఘాటించారు. సోమవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమీషనరేట్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, సీపీ స్టీఫెన్ రవీంద్ర, కలెక్టర్ అమోయ్‌కుమార్, తదితరు ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఓపెన్ టాప్ జీపులో మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సీపీ స్టీఫెన్ రవీంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కారించుకొని మంత్రి సబితా ఇంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాలు 15 రోజుల పాటు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మరిన్ని కార్యక్రమాలు చేసి దిగ్విజయంగా కొనసాగించాలన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, ఆజాద్ చంద్రశేఖర్ లాంటి వారుఎందరో బలిదానాలు చేసిన వీరులు ఉన్నారని, బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి మహాత్మాగాంధీ సారథ్యంలో ఎందరో శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, వారిని ప్రతి ఒక్కరు స్మరించుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**వికారాబాద్ జిల్లాలో**
**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం వికారాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ కె.నిఖిల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ కార్యాయలంలో జిల్లా ఎస్పీ కోటి రెడ్డి, జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జడ్పీ చైర్‌పర్సన్ పి.సునితారెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు సంబంధిత ఉన్నతాధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు చైర్‌పర్సన్ ముద్ద దీప, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీపీ చంద్రకళ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి.


గాంధీజీ ఉప్పుసత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రదర్శిస్తున్న చిన్నారులు.


కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిఖిల


జడ్పీ కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

## విగ్రహాలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**-అగ్నికి ఆహుతైన రెండు కార్లు**
**-దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని హిందు ఉత్సహ కమిటీ ధర్నా**
**-ప్రత్యేక టీంతో గుర్తించి చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హామీ**
**-శాంతించిన హిందూ ఉత్సహ కమిటీ**


కోట్‌పల్లి మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహల ధ్వంసం చేయడంతో విగ్రహలను పరిశీలిస్తున్న డిఎస్పీ

**కోట్‌పల్లి ఆగస్టు, 15 ప్రభాతవార్త;**
వికారాబాద్ జిల్లాలోని కోట్‌పల్లి మండల కేంద్రంలో తెల్లవారు జామున రెండు దేవాలయల్లో విగ్రహల ద్వసం, రెండు వాహనాలకు నిప్పటించిన సంఘటన అందరిలో కలకలం రేపింది. ధారూర్ సీఐ తిరుపతిరాజు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని మార్కెండేయ మందిరంలో ఉన్న నవగ్రహలను రాడ్డుతో తొలగించి గుడి ముందున్న మురుగు కాల్వాలో వేసినారని అదే గుడిముందు పార్కు చేసిన మహింద్రా జైలో కారు,(ఎపీ09 సీజీ4441)ను నిప్పంటించడంతో పూర్తిగా కాలిభూడిదైంది. అలాగే శివాలయంలో శివలింగంపై ఉన్న శఠగోపం, నాగపడగ చిన్న విగ్రహన్ని ఎత్తుకెల్లిన్నారు.బస్టాండ్ సమీపంలో జూవెలరీ షాపు వ్యాపారికి సంబంధించిన వ్యక్తి ఎర్‌టీగా కారు (ఎంఎచ్11వీకే 0156) గల వాహనానికి నిప్పంటించడంతో కాలిభూడిదైంది, మొత్తం రెండు కార్లుకునిప్పంటించడంతో పాటు రెండు దేవాలయాల్లో విగ్రహల ధ్వంసంకు పాల్పడ్డారు. అయితే పీర్ల మజీదులో దట్టీలను కుడా ఎత్తుకెల్లెన్నారు. అందుబాటులో ఉన్న సీసీ పుటేజిని పరిశీలిస్తే ఓ పిచ్చిది దట్టీలను తీసుకెల్లిందని తెలిసిందన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా చేశారని దోషులను వెంటనే పట్టుకోని కఠినంగా శిక్షించాలని హిందూ ఉత్సవ


విగ్రహలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో హిందు ఉత్సహ కమిటీ అధ్వర్యంలో ధర్నా చేస్తున్న హిందు ఉత్సకమిటీ నాయకులు,

కమిటీ అధ్వర్యంలో కోట్‌పల్లి బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున్న నినాదాలతో ధర్నా నిర్వహించారు. విగ్రహలద్వంసం రెండు కార్లును ఎవరు నిప్పంటించారనేది డ్వాగ్ స్కాడ్స్, టీంతో పరిశీలించి విచారించి రెండు రోజుల్లో దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు



## నూతన కలెక్టరేట్ భవనాన్ని సందర్శించిన కలెక్టర్

**-17న సిఎం రాకతో ఏర్పాట్లలో అధికార యంత్రాంగం**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 15, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ హరీశ్ సోమవారం సాయంత్రం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పరిధిలోని శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో నిర్మించిన జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెల 17న బుధవారం మధ్యాహ్నం 3గంటలకు సిఎం కెసిఆర్ విచ్చేసి ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. అయితే జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని సిఎం కెసిఆర్ విచ్చేసి ప్రారంభిస్తున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్దం చేస్తున్నారు. అయితే కలెక్టరేట్ భవనంలోని అన్ని విభాగాలను కలెక్టర్ తిరిగి పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులకు ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వర్షం పడినా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్ ముందుగల గ్రౌండ్‌లో సిఎం కెసిఆర్ బహిరంగ సభ ఉన్నందున వర్షం వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండ భద్రత గల షామియానాలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంత కూడ అంతాయిపల్లిలోని నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో ఉండి ఏర్పాట్లు చేస్తున్నారు.


అంతాయిపల్లిలోని మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ హరీశ్, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన దృశ్యం


నందిగామ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వద్ద జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి


తలకొండపల్లిలో జాతీయ జెండాకు హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు


మండల పరిషత్ కార్యాలయంలో జెండాను


ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో...


ఆర్డీఓ కార్యాలయంలో...


రెవెన్యూ కార్యాలయం వద్ద జెండావిష్కరన కార్యక్రమం


మాడ్గులలో జెండా ఎగురవేస్తున్న ఎంపిపి పద్మారెడ్డి



జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ


స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం


ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఆధర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు,చిత్రంలో టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి,పాశం లక్ష్మీపతి గౌడ్.


తహశిల్దార్ కార్యాలయం ముందు జెండా ఎగరవేస్తున్న ఎమ్మార్వో అశోక్ కుమార్,


యాచారం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృశ్యం


శంషాబాద్ అమ్మపల్లి దేవాలయం సమీపంలోని 54అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద 65 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బుక్క వేణుగోపాల్ చిత్రంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు నరసింహా రెడ్డి,సునింటి సిద్దులు నాన్నవాళ్ల కుమార్ యాదవ్,బుక్క ప్రవీణ్ కుమార్,మెండే కుమార్ యాదవ్,సంజీవ,బూరుకుంట గోపాల్ తుంట అశోక్,కిట్టు మామిళ్ల మల్లేష్ యాదవ్, మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లు పట్టణంలోని గాంధి విగ్రహం వద్ద పాల్గొన్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు

# వాడ వాడలా ఎగిరిన మువ్వెన్నల జెండా

75వ.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.జిల్లా,మండల కార్యాలయాల్లో ఆయా అధికారులు,ప్రజాప్రతినిధులు హాజరై జెండాను ఎగరవెసి వేడుకలను జరుపుకున్నారు.ఆయా గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొని జెండాను ఎగురవేశారు.జిల్లా పరిషత్ ,ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల మధ్య జెండాను ఆవిష్కరించి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు.



జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఎం పిపి దెపావత్ కమ్లీమోత్యానాయక్

## సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాతను దీవించండి


వృధాప్య పింఛన్ల కార్డులను పంచి లబ్ధిదారులతో ఎమ్మెల్యే

**నందిగామ ఆగస్టు15,ప్రభాతవార్త :**
సంక్షేమ పథకాల ప్రధాత సిఎం కెసిఆర్‌ను దీవించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.సోమవారం 75వ.స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నందిగామ మండలంలోని అప్పరెడ్డి గూడ,బండోని గూడ, బుగ్గోనిగూడ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు వృదప్య,ఫించన్ల కార్డులను ఎమ్మెల్యే అందజేశారు.బంగారు తెలంగాణే లక్ష్యంగా పని చేస్తున్న సిఎం కెసిఆర్ ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శ మన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాంక,వైస్ ఎంపిపి ఎం.మంజుల,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి, బండోని గూడ సర్పంచ్ జెట్ట కుమార్,అప్పరెడ్డి గూడ సర్పంచ్ జెకె నర్సింలు,నాయకులు బండి రాజు,బుగ్గ నర్సింలు,బండ మల్లేష్,ఎంపిడిఓ బాల్ రెడ్డి,ఎంపిఓ గిరిరాజ్,వృధాప్య ఫించన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పూర్వవిద్యార్థులు సాయం



**తలకొండపల్లి ఆగస్టు15,ప్రభాతవార్త :**
తలకొండపల్లిలో జడ్పిహెచ్ఎస్‌లో చదువుకున్న 98-99 పదవతరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఒక మహోన్నత కార్యక్రమానికి పూనుకున్నారు.ప్రతి సంవత్సరం పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉడతా భక్తిగా కొంత ఆర్థిక సాయం చేయాలనే ఉద్దేశంతో సోమవారం స్వాతంత్ర వేడుకల సందర్భంగా 2021-22 సంవత్సరంలో అత్యున్నత ప్రతిభ కనబర్చిన విద్యార్థులు నరేష్,షాలిని,సిరిలకు 3వేల రూపాయల చొప్పున ప్రోత్సాహం అందజేశారు.ఈ కార్యక్రమంలో సజ్జపాష,పాండు ప్రసాద్,కోటీశ్వర్,వెంకటేష్,శివ కుమార్,బండి పాండు గంగాపురం దీపికా,జ్యోతి,తదితరులు ఉన్నారు.

## స్థానికుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు కొత్త హంగులు
### -ప్రైవేట్ పాఠశాలలను తలదాన్నే సౌకర్యాలు

**శంషాబాద్ ఆగస్టు15,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండల పెద్ద గోల్కొండ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానికులు వివిధ రకాలుగా ఆర్థిక సహాయం అందించి ప్రైవేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దారు.గ్రామంలో ఏడవ తరగతి వరకు గదులు నిర్వహిస్తుండగా బయట నుండి చూస్తే ప్రైవేట్ పాఠశాలను మరిపించేలా హంగులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.పూర్తిస్థాయిలో ఫర్నిచర్‌ను సమకూర్చారు.స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గ్రామస్తులు మొత్తం పాఠశాలను పరిశీలించి తమ వంతు సహకారం అందించేందుకు విరాళాలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు.రాజరాజేశ్వర రైస్ మిల్ 50వేల రూపాయలు నిర్ధం వెంకటేష్ 20వేల రూపాయలు, దేశపాగ బిక్షపతి 11వేల రూపాయలు,భజన్ దాస్ మైకు సౌండ్ సిస్టం ఇవ్వడానికి ముందుకు వచ్చారు.ఇప్పటికే గ్రామ సర్పంచ్ కామునిబాయి లక్ష్మయ్య దాదాపు 75వేల రూపాయలతో ఫర్నిచర్ అందజేశారు.పంచాయతీ సభ్యుడు సురేష్ యాదవ్ 50వేల రూపాయలతో స్కూల్ పై కప్పు మరమ్మతులు చేయించారు.పచ్చదనం సిమెంట్ వర్క్ చేయించడానికి కోసం సంఘీ గూడ రవి 20వేల రూపాయలు నేమ్ బోర్డుకు అలంకరణకు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య,ఉప సర్పంచ్ స్వరూప గౌడ్,ఎంపిటిసి యాదగిరి స్థానిక నాయకులు సురేష్ యాదవ్,వెంకటేష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, పాండురంగారెడ్డి,భజన్ దాస్,రాశుల సత్తయ్య,శ్రీశైలం ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సి రెడ్డి,అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ పురస్కారాలు అందుకున్న అధికారులు


మంత్రి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీవో అనురాధ


మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న డిప్యూటీ తహసీల్దార్


మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్.


ఉత్తమ మహిళ సంఘం సభ్యురాలుగా మంత్రి చేతుల మీదుగా పురస్కరం అందుకుంటున్న స్వరూప

**షాబాద్ ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్లకు ఉత్తమ సేవా అవార్డులు**
**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తమ విధి నిర్వహనలో అంకితభావంతో పనిచేసిన షాబాద్ ఎంపీడీవో అనురాధ, నాయబ్ తహసీల్దార్ క్రాంతికుమార్‌లు సోమవారం రాత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజాసమస్యలు పరిష్కరించడంలో మరింత ఉత్సహంతో పనిచేసేందుకు ప్రశంసాపత్రం బాధ్యత పెంచిందన్నారు.

**ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాధికారికి**
**షాద్‌నగర్, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :** నకిలీ విత్తనాలను అరికట్టి... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే కాకుండా రైతు బంధు, రైతు భీమా పథకాలను వ్యవసాయ రైతులకు త్వరితగతిన అందించిన షాద్‌నగర్ నియోకవర్గం ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్‌కు ప్రభుత్వం ఉత్తమ ప్రశంస పురస్కారం లభించింది. పంద్రాగస్టు వేడుకలలో భాగంగా 76వ స్వాతంత్ర్య వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం వ్యవసాయ శాఖలో మంచి ఫలితాలు రాబట్టిన అధికారులను గుర్తించింది. ఇందులో భాగంగా సోమవారం స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ ప్రశంస పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని నిశాంత్‌కుమార్ తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ఉన్నత అధికారినితో తమ సంతోషాన్ని పంచుకున్నారు.

# 18నుండి 22 వరకు ఎలిమినేడులో సహస్ర చండీయాగం

**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 15, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో ఈ నెల 18 నుండి 22 వరకు లోక కళ్యాణార్థం సహస్ర చండీయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సోమవవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంవృద్ధిగా వర్షాలు కురుస్తూ పాడి పంటలు,పచ్చదనంతో సుభీక్షంగా ఉండాలని ఐదు రోజుల పాటు ఈ సహస్ర చండీయాగం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సహస్ర చండీయాగానికి రాష్ట్రంలోని వివిధ ధైవ క్షేత్రాలల్లోని 60 నుండి 70 మంది వేద పండితులచే ఈ యాగం నిర్వహిస్తున్నమన్నారు.ఈ యాగానికి రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరు హాజరు కావాలని కోరారు.కాగా ఈ యాగానికి సంబందించిన పనులు తన కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోనసాగుతున్నాయి.

**సహస్ర చండీయాగం తేదీల వారిగా వివరాలు...**
ఈ నెల 18న ఉదయం హోమం..సాయంత్రం శివపార్వతుల కళ్యాణం.
19న ఉదయం హోమం..సాయంత్రం లక్ష్మీనర్సింహ్మా స్వామి కళ్యాణం.



ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎబివిపి నాయకులు

20న ఉదయం హోమం..సాయంత్రం పద్మావతివెంకటేశ్వర స్వామి కళ్యాణం.
21 ఉదయం హోమం..సాయంత్రం సీతారాముల కళ్యాణం.
22న ఉదయం హోమం..మహధ్యాహ్నం పూర్ణహుతి కార్యక్రమంతో ముగుస్తుంది.

## నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

**బొంరాస్‌పేట్,ఆగస్టు15ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,బిత్తిరి సత్తి(రవి కుమార్)సోమవారం నాడు బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామానికి చెందిన ఆలమయ్య నాయుడు,మూడుమామిళ్ళతండాకు చెందిన జైరాం చౌహన్ నూతన గృహప్రవేశంకు ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి,మహేందర్‌రెడ్డి,టీటీ రాములునాయక్,విష్ణువర్ధన్‌రెడ్డి,నేహ్రూనాయక్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు,వడిచర్ల ఉపసర్పంచ్‌కృష్ణయ్య(కిట్టు),అశోక్‌గౌడ్,శ్రీనివాస్ పాల్గోన్నారు.

**ముఖ్యమంత్రి బహిరంగసభకు అందరూ రావాలి : మండల అధ్యక్షులు**
**దోమ.ఆగష్టు 15 ప్రభాతవార్త :** నేడు మంగళవారం వికారాబాద్‌కు వచ్చే ముఖ్యమంత్రి కేసిఆర్ సభకు టిఆర్ఎస్‌పార్టీ నాయకులు బారిగా తరలిరావాలని దోమ మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్ తెలిపారు. గౌరవ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి,దోమ జడ్పిటిసి నాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులకుతెలుపుతునట్లు పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రమునకు కలెక్టర్ భవనం ప్రారంబోత్సవం అనంతరం జరిగేబహిరంగ సభకు వస్తున్న సందర్బంగా అందరు హజరుకావాలని అన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ ఉన్నందున ఉదయం 11 గంటలకు ఐకమత్యంగా ప్రతి గ్రామంనుండి పార్టీ కుటుంబ సభ్యులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**గ్రామ పంచాయతీ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : సర్పంచ్**
**పెద్దేముల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సర్పంచ్ శంకర్ పిలుపునిచ్చారు. పెద్దేముల్ మండలం ఎర్రగడ్డతాండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలింగ్ ఫ్యాన్ లేదని తెలుసుకున్న మండల ఎస్‌టి సెల్ అధ్యక్షుడు సురేష్ ఫ్యాన్‌ను బహూకరించాడు.ఈ సందర్బంగా సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ 75వ సాతంత్ర దినోత్సవ వేడుకల సందర్బంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి సురేష్ ఫ్యాన్‌ను అందజేయడం అభినందనీయమని అన్నారు. గతంలో కొందరు దాతలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేసారని గుర్తుచేశారు.సురేష్‌ను ఆదర్శంగా తీసుకొని ఇంకేవరైన దాతలు ముందుకు వచ్చి గ్రామాభివృద్దిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువకులు తమవంతు సహయ సహకారాలు అందించి గ్రామ అభివృద్దిలో పాలుపంచుకోవాలని కోరారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి


విలేకరులతో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

**కొడంగల్ రూరల్, ఆగస్టు, 15 ప్రభాతవార్త;** వికారాబాద్‌లో మంగళవారం జరిగే సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని టీఆర్ఎస్ కొడంగల్ నియోజకవర్గ యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ మడిగే శ్రీనివాస్, మైనార్టీ తాలూకా అధ్యక్షుడు ఎండీ.జావీద్ తదితరులు పిలుపునిచ్చారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం జిల్లా కేంద్రం వికారాబాద్‌లో నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు తదితర కార్యక్రమాలతో పాటు బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని తెలిపారు. సీఎం బహిరంగ సభకు నియోజకవర్గంలోని టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్‌లో ఎస్‌బిఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రారంభం**
బొంరాస్‌పేట్,ఆగస్టు15ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల పరిధిలోని కోత్తూర్ గ్రామపంచాయతీలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కస్టమర్ సర్వీస్ సెంటర్,డిజిటల్ సర్వీస్(మినీ బ్యాంకు)ను బిజినెస్ కరస్పాండెంట్ మంజుల రామకృష్ణ ప్రారంభించారు.మినీ బ్యాంకు ప్రారంభించడం వలన బొంరాస్‌పేట్ మండల కేంద్రం,కొడంగల్ వెళ్ళే ఇబ్బందులు తొలగిపొయాయని గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.బ్యాంకు కస్టమర్లకు మేరుగైన సేవాలు అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్,ఎంపిటీసి భీంరెడ్డి,మాజీ సర్పంచ్ బాలప్ప,వార్డుసభ్యులు చందు, లక్ష్మయ్య,సావిత్రిశ్రీను,సుధాకర్,బాల్‌రాజ్,తదితరులు పాల్గోన్నారు.

## పూర్వ విద్యార్థుల వితరణ


ఆర్థిక సహాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

**యాచారం, ఆగస్టు 15 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం 75వ సా వ్తతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాలకు చెందిన 1987-88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు రూ. 50 వేలు విలువైన క్రీడా దుస్తులను అందజేశారు. అదే విధంగా తమ తోటి స్నేహితుడు దాత్‌పల్లి గ్రామానికి చెందిన గుజ్జర్ల శ్రీనివాస్ మృతి చెందడంతో ఆయన భార్య శ్యామలకు రూ. 50 వేలు అందజేసి ఆర్థికంగా ఆదుకున్నారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు, గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, జిల్లా శేఖర్, గ్రామస్తులు అనరుద్ర రెడ్డి, యాదయ్య, సంధ్యారాణి, సరస్వతి, చైతన్య, చంద్రయ్య, ఇబ్రహీం, శ్రీశైలం, మన ఊరు - మన బడి స్థాపకులు మహ్మద్ సాబేర్, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ తల్లి భోనాలు...

**కొందుర్గు, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :**
మండల కేంద్రంలోని మాలకట్ట మైసమ్మ దేవతకు సోమవారం సాయంత్రం భక్తిశ్రద్దలతో ఘనంగా భోనాల ఉత్సహాలను నిర్వహించారు. డప్పులు, బ్యాండ్‌లు వాయిద్యాల ముందు రాగా వారి వెంట భోనాల ర్యాలీ వచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆదిలక్ష్మీ,, వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, పంచాయతీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలకు మహానియుల చిత్రపటాలు అందజేత**
**శంషాబాద్ ఆగస్టు15,ప్రభాతవార్త :** భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా పెద్ద గోల్కొండ మండల పరిషత్ పాఠశాలలో స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన అనగోనే భాస్కర్ గౌడ్ దేశం కోసం ప్రాణాలు అర్పించిన 24మంది మహనీయుల చిత్రపటాలతో పాటు భారత మాత చిత్రపటాన్ని పాఠశాలకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య,ఉప సర్పంచ్ స్వరూప గౌడ్,ఎంపిటిసి యాదగిరి ,పంచాయతీ సభ్యులు సురేష్ యాదవ్,కట్టా వెంకటేష్ గౌడ్,శ్రావణి పాండు రంగారెడ్డి,శ్రీశైలం ,స్థానిక నాయకులు శ్రీకాంత్ గౌడ్,భజన్ దాస్ రాశుల సత్తయ్య,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మరో ఎన్నికల హామీ నెరవేర్చిన కెసిఆర్ : ప్రకాష్ గౌడ్


లబ్ధిదారులకు ఫీంచన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే

**శంషాబాద్ ఆగస్టు15,ప్రభాతవార్త :** గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు 57 సంవత్సరాలు నిండిన వారికి నూతనంగా మంజూరు చేసిన వృద్ధాప్య పెన్షన్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం పంపిణీ చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు మరోసారి ఆయన ధన్యవాదాలు తెలిపారు.57 సంవత్సరాల వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ మంజూరి కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మమహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి తన్వి రాజు ,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,వివిధ గ్రామాల కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## రూ.84కోట్లతో గొల్లపల్లి రోడ్ల విస్తరణ
### -కమిషనర్ సాబేర్ అలీ


మాట్లాడుతున్న కమిషనర్ సాబేర్ అలీ

**శంషాబాద్ ఆగస్టు15,ప్రభాతవార్త :**
ఖ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికులకు ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధాన చేసే రోడ్లను 84 కోట్ల రూపాయలతో చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ తెలిపారు.గొల్లపల్లి కౌన్సిలర్ చెన్నం అశోక్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎయిర్‌పోర్టు పక్కనే గొల్లపల్లి గ్రామానికి ఎయిర్‌పోర్టు నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ నూతన రోడ్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు.తమ ప్రాంతానికి 84కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల కౌన్సిలర్ చెన్న అశోక్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మమహేందర్ రెడ్డి,కమిషనర్ సాబేర్ అలీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం చిన్న చెన్నం అశోక్ గ్రామంలోని పలు బస్తిలలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రశాంత్ రెడ్డి,గణేష్ గౌడ్,నరేందర్ రెడ్డి,చిక్కిరి శేఖర్,జె.రాము,అంజయ్య,చిన్నం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

**చౌడాపూర్ ఆగస్టు15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మరికల్ గ్రామంలో 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల సందర్భంగా పారిశుధ్య కార్మికులను,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మరికల్ ఆటో యూనియన్ వారు పేద విద్యార్థులను స్కూల్ బ్యాగులను అందజేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ పాండు పంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి,ఎంపిటిసి రాములమ్మ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు,వేడుకలలో పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంకుపై ఎగరని జాతీయ జెండా

**బషీరాబాద్,ఆగష్టు 15,ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా యావత్ దేశం అంతట వజ్రోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంటే కనీసం జాతీయ జెండా కూడా ఆవిష్కరించలేని దౌర్భంగ్యం వికారాబాద్ జిల్లాలోని బషీరాబాద్ మండల కేంద్రంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోటుచేసుకుంది.గతంలో ఈ బ్యాంకు మైల్వార్ (శాఖ)లో ఉన్నప్పుడు అధికారులు జెండాను ఆవిష్కరించేవారు. మైల్వార్ నుండి బషీరాబాద్ కు మార్చినప్పటి నుండి ఈ బ్యాంకు పై జాతీయ జెండా ఆవిష్కరించకపోవటం ఇక్కడి అధికారుల వైఫల్యం అని చెప్పవచ్చు.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు వెలుగులోకి రావటంతో అధికారులు స్పందిస్తూ పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు.నాటి అధికారులు బదిలీ కావటంతో ప్రస్తుతం ఉన్న అధికారులు జెండాను ఆవిష్కరించకపోవటం గమనాహార్వం.దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## చింతపట్లలో ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, ఆగష్టు 15 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆసరా పెన్షన్ల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి ఆసరా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం పాటుపడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య,ఎం పి డివో విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పాశ్చభాష,లబ్దిదారులు పాల్గొన్నారు.


వృద్ధురాలికి ఆసరా పెన్షన్ నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

# మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం :ఎమ్మెల్యే

**తాండూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
మహానుభావుల త్యాగ ఫలితంగానే నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని స్థానిక ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్, వజ్రోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సామూహిక స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని వివిద పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు పట్టణంలోని ప్రధాన వీదుల గుండా ర్యాలీ నిర్వహిస్తు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంకు చేరుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేదికగా వివిద పాఠశాలల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాట్లాడుతూ మహానుభావుల త్యాగఫలమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి దేశ చరిత్రను చాటి చెప్పిన మహనీయుల ఆశయాలను నిజం చేయాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మన దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు


విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

వెళ్లాల్సిన బాద్యత అందరిపై ఉందని, ప్రస్తుత తరుణంలో విద్య అందరికి అవసరమని, విద్యతోనే కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, ఎంపీపీ అనితగౌడ్, జెడ్పిటిసి గౌడి మంజుల, వివిద పార్టీల నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆనంద్ అన్‌ఫిట్..
### -ఎమ్మెల్యేపై మండి పడ్డ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఆగష్టు 15, ప్రభాతవార్త ః**
స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ అన్‌ఫిట్ అని, నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదంటూ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ మండిపడ్డారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, కేంద్రమంత్రి స్వర్గీయ జైపాల్‌రెడ్డి శాటిలైట్ టౌన్‌షిప్ కింద వికారాబాద్ పట్టణాన్ని ఎంపిక చేసి 120 కోట్ల నిధులతో అండర్ డ్రైనేజీ, మంచినీటి నల్లా కనెక్షన్లు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు 2 వేల కోట్లు ఉన్నప్పటికీ శాటిలైట్ నిధులు మళ్ళి తీసుకురాకుండా గ్రామాల్లో మోరీలు చూస్తూ..హాయ్ ..బాయ్ అని పలుకరిస్తూ సమయం వృధా చేస్తున్నారని ఆరోపించారు. చిత్త శుద్ధి ఉంటే శాటిలైట్ టౌన్ షిప్ నిధులు మంజూరు తీసుకువచ్చి వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి చేసే వ్యక్తిని గెలిపిస్తారని ఆకాంక్షిస్తున్నాని అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, జాతీయ జెండాను ఇంటి జెండా ల భావించి నిర్ణయించిన సమయాని కంటే ముందుగానే మున్సిపల్ పరిధిలోని గాంధీ పార్కులో జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ ఎగురవేశారని తప్పు పట్టారు. 8 గంటల కు గాంధీ పార్కులో జెండావి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

ష్కరణ ఉంటుందని, అహ్వానం ఇచ్చి, 7.30 గంటల కే ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించడం ఏమిటని ప్రశ్నించారు. నియంతలా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే కు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. ఈ సమావేశంలో శివారెడ్డిపేట పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ, మాజీ ఎంపీపీ నర్సిములు, శ్రీనివాస్, రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవాన్ని పట్టించుకోని పశువైద్యాధికారి

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
ఎంతో బాధ్యతతో నిర్వహించాల్సిన స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పశువైద్య అధికారి పనితీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే....స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం షాబాద్ మండల కేంద్రంలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలు ఎగురవేస్తూ ర్యాలీగా పశువులఆసుపత్రిలోకి వెళ్లారు. అక్కడ జెండా ఎగురవేసి, తమ బాధ్యతను నిర్వర్తించాల్సిన పశువైద్యురాలు లేకపోవడంతో, ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. ఆరోగ్యం బాగాలేదు డాక్టర్ ఈరోజు రాలేదని సిబ్బంది చెప్పి, అసిస్టెంట్ బాలరాజుతో జెండా ఎగరవేశారు. అనుమానం వచ్చిన ప్రజాప్రతినిధులు హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. హాజరు రిజిస్టర్‌లో సోమవారం విధులకు హాజరైన్నట్టు సంతకం ఉండటంతో వారు విస్మయం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి హాజరు కాకుండానే హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయడం, తమ బాధ్యతగా జెండాను ఎగురవేసి గౌరవించాల్సిన అధికారి ఇంత నిర్లక్ష్యం చేయడం దారుణమని గ్రామస్థులు అంటున్నారు. ఒకరికి వచ్చి వెళ్లను, మరొకరికి సెలవుపెట్టాను పొంతనలేని సమాధానాలు చెప్పిన వైద్యాధికారి స్రవంతి....
ఈ విషయమై షాబాద్ మాజీ ఎంపీటీసీ తమ్మలి రవీందర్ వైద్యురాలిని అడుగగా కూతురు ఆరోగ్యం బాగాలేదు సెలవు పెట్టుకున్నట్లు తెలిపారన్నారు. జిల్లా పశువైద్యాధికారి అంజిలప్పకు మాత్రం ఉదయం 6:30నిమిషాలకు ఆసుపత్రికి వచ్చి వెళ్లినట్టు చెప్పారు. పై అధికారికి ప్రజాప్రతినిధికి ఒక్కొక్కరికి ఒక్కో విధంగా సమాధానం చెప్పడం చర్చనీయాంశంగా మారింది. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల రోజే విధులకు హాజరుకాకుండా రిజిస్టర్‌లో సంతకం చేశారంటే సాధారణ పనిదినాల్లో ఆమె పనితీరు ఎలా ఉందో ఉన్నతాధికారుల పర్యవేక్షణపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.


పది జెండాలను అవిష్కరించిన సభ్యులు.

## కొత్త పింఛన్ కార్డులను అందజేసిన ఎమ్మెల్యే


చౌదరిగూడెంలో లబ్ధిదారులకు కొత్త ఫించన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే.

**కొందుర్గు, ఆగస్టు 15, (ప్రభాతవార్త) :**
కొత్తగా 57 సంవత్సరాల వయస్సు పూర్తయ్యిన వారికి ప్రభుత్వం మంజూరు చేసిన ఫించన్ కార్డులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. సోమవారం స్వాతంత్ర్య వేడుకల ఆనంతరం ఆయన కొందుర్గు మండలంలోని అగిర్యాల, చౌదరిగూడెం మండల కేంద్రంలో ఫీర్జాపూర్, ఎదిర, చింతకుంట తాండ, చేగిరెడ్డిఘనపూర్ గ్రామాల లబ్ధిదారులకు ఫించను కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు రాగమ్మ, బంగారు స్వరూప, వైఎస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ హాఫీజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

**ఇబ్రహీంపట్నం,ఆగష్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దిసోత్సవ వేడుల సందర్భంగా సోమవవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపిడిఒ క్రాంతి కిరణ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిపి కృపేష్,వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి,జడ్పిటిసి మహిపాల్,సర్పంచ్ గీతారెడ్డి,ఎంపిటిసి మంగా,ఎంపిఓ లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం
### -పంచాయతీ కార్యదర్శికి ప్రశంసలు

**బషీరాబాద్,ఆగష్టు 15,ప్రభాతవార్త:** 75వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సీమ సుల్తానా జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణాలో ఒక మొక్కను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైల్వార్ పంచాయతీ కార్యదర్శిగా నుతనంగా వచ్చిన నర్సిములు గౌడ్.గ్రామంలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి అయ్యేలా సహకరించి పారిశుధ్య కార్మికులతో గ్రామాన్ని సమస్యరహిత గ్రామంగా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గ్రామ పెద్దలు,గ్రామస్తులు సైతం గ్రామ అభివృద్ధికి మరింతగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం అనంతరం పంచాయతీ కార్మికులకు పూల మాలవేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు,అనిల్,వినోద్ గ్రామ పెద్దలు,ప్రజలు ఉన్నారు.

## ఘనంగా బోనాల పండుగ


బోనాల వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
షాబాద్ మండలంలోని మల్లారెడ్డిగూడ, సంకేపల్లిగూడ గ్రామాల్లో మైసమ్మ, పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనాల ఊరేగింపు ప్రారంభమైంది. శివసత్తుల పునకాలతో, పోతరాజుల విన్యాసాలతో, యువకుల కేరింతలతో ఘనంగా బోనాలు, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులంతా మైసమ్మ, పోచమ్మ తల్లి ఊరు వాడ చల్లగా చూడు తల్లి ప్రజలను సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడు తల్లి అంటూ కోరుతు తమ బోనాల నైవేద్యాన్ని మైసమ్మ, పోచమ్మ అమ్మవార్లకు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, సర్పంచులు కుమ్మరి దర్శన్, చందిప్పా జంగయ్య, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచులు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, గ్రామస్థులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## దాడులకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజేపి నాయకులు

**మర్పల్లి అగస్టు15 ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో టిఅర్ఎస్ గుండాలు దాడి చేశారని దాడిని నిరసిస్తూ మర్పల్లి మండల బీజేపి అధ్యక్షులు మల్లేశ్‌యాదవ్ ఆద్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రంలో దర్నా నిర్వహించి కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు అనంతరం వారు మాట్లాడుతు పాదయాత్ర చేస్తున్న వారిపై టిఅర్ఎస్ గుండాలు దాడి చేయడం చిగ్గుచేటని చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు అధికారం ఎవ్వరికి సొంతం కాదని వచ్చెఎన్నికల్లో అదికారం చెజారుతుందనే భయంతోనే దాడులకు పాల్పడుతున్నారని అన్నారు మును ముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని అయన అన్నారు దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో శ్రీనివాస్ జైపాల్ మధుకర్ శ్రీదర్‌రెడ్డి సంతోస్‌రెడ్డి శ్రీకాంత్ సుభాస్ మహెంద్రరెడ్డి రవెంద్రరెడ్డి తదితరులు పాల్గోన్నారు

### సిఎం పర్యటన అడ్డుకుంటాం : ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శాకం సతీష్

**వికారాబాద్, ఆగష్టు 15, ప్రభాతవార్త ః** సీఎం కేసీఆర్ వికారాబాద్ జిల్లా పర్యటన అడ్డుకుని తీరుతామని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శాకం సతీష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న బాయ్స్ హైస్కూల్లో సమస్యలు తిష్టవేశాయని, ప్రభుత్వ డైట్ కళాశాలలో ఉపాధ్యాయులు లేక చాత్రోపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం మంజూరు చేయలేరని, అనేక సమస్యలతో వికారాబాద్ జిల్లా విద్యార్థి లోకం అవస్థలు పడుతుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించని సీఎం కేసీఆర్ జిల్లాకు ఏం మొఖం పెట్టుకుని వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబీవీపీ నాయకులు సీఎం పర్యటనను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.


ఇందూరులో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న యంపిటిసి తదితరులు


బషీరాబాద్ మండలంలో స్వాతంత్ర్య వేడుకలు


దోమ పాలసంఘంలో స్వాతంత్ర్య వేడుకలు


మోత్కుపల్లి గ్రామ పంచాయతీ ముందు జాతీయ జెండాను అవిష్కరిస్తున్న సర్పంచు పి. పాండురంగారెడ్డి,


కోట్‌పల్లి మండల కేంద్రంలో మండల వ్యవసాయ కమిటీ కార్యాలయం ముందు జెండా ఎగురవేస్తున్న చైర్మన్ ఉప్పరి మహేందర్,


కల్‌ఖోడాలో భారి జాతీయ జెండాతో ర్యాలి నిర్వహించిన విద్యార్థులు


మర్పల్లి గ్రామ పంచాయితిలో జెండాఎగురవేస్తున్న ఉప సర్పంచ్


పూడూరు మండల పరిషత్తు కార్యాలయం ముందు జాతీయ జెండాను అవిష్కరిస్తున్న ఎంపిపి మల్లేశం,పక్కన పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు


క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి.


మున్సివల్ కార్యాలయ ఆవరణలో జెండాను ఎగురవేసిన చైర్‌పర్సన్.


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే తదితరులు


టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్వగృహంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న కాంగ్రెస్ నాయకులు


స్వాతంత్ర్య వేడుకలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడి

# అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వికారాబాద్ జిల్లాలోని ఆయా మండల ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఆయా గ్రామాలలోని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఆయా గ్రామాల్లో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాథమిక పాఠశాలలో జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు ఉపాధ్యాయులు మిఠాయిలు పంచారు.ఆయా మండలంలోని వివిధ పార్టీల కార్యాలయాల దగ్గర జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.